క్లుప్తంగా

సంఘాలను బలోపేతం చేసుకుందాం



మాట్లాడుతున్న శ్రీనిధి మేనేజర్ నరేష్‌బాబు

అమరాపురం: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం హేమా మండల సమైఖ్య సంఘం సమావేశం జరిగింది. శ్రీనిధి రుణాలు, సంఘాల ఆర్థిక ప్రగతి, వైఎస్సార్ చేయూత అమలు, వీఓ పని తీరు, పిల్లల చదువులు తదితర వాటిపై సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీ నిధి మేనేజర్ నరేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రుణాలను సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే బ్యాంకు ద్వారా పొందిన రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం తిప్పన్న , సీసీలు, మండల సమైఖ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

18న మండల సర్వసభ్య సమావేశం

పరిగి:మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సవిత అధ్యక్షతన శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

రాగుల కొనుగోలు



కురుబవాండ్లపల్లిలో రాగులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

పెనుకొండ రూరల్: మండలంలోని కురుబవాండ్లపల్లి, దుద్దేబండ గ్రామాల్లో రైతులు పండించిన రాగులను ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు రూ.3,846 వెచ్చించి కొనుగోలు చేస్తున్నట్లు ఏడీఏ స్వయంప్రభ తెలిపారు. ఆ రెండు గ్రామాల్లో 34 క్వింటాళ్లను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. సివిల్ సప్లయ్స్ డీఎం అశ్వర్థనాయక్, సీఎస్‌డీటీ ప్రభావతి, వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు నల్లారి సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పాలొన్నారు.

ముళ్ల తంతి ధ్వంసం

మడకశిరరూరల్: మండల పరిధిలోని పాపసానిపల్లి గ్రామ సమీపంలోని తన పొలం చుట్టూ వేసిన ముళ్ల తంతిని పొలం పక్కన ఉన్న రైతు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశాడని రైతు లక్ష్మీనారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తీవ్ర నష్టం జరగడమేకాకుండా పంట సాగు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నానని చెప్పారు. అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహిళా చట్టాలపై అవగాహన



మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రొద్దం: మండల పరిధిలోని తాడంగిపల్లిలో అనంతశక్తి సొసైటీ న్యాయ సలహా మండలి ఆధ్వర్యంలో బుధవారం మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. దిశ, గృహింస, వేధింపులు, బాల్యవివాహాలు తదితర వాటిపై నాటిక రూపంలో వివరించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓ లావణ్య మాట్లాడుతూ ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

'చెడ్డీ గ్యాంగ్'తో జాగ్రత్త !



పోలీసులు విడుదల చేసిన చెడ్డీ గ్యాంగ్ ముఠా సభ్యుల చిత్రాలు

పెనుకొండ రూరల్: రాష్ట్రంలో పలు రకాలుగా దొంగతనాలకు పాల్పడుతున్న చెడ్డీ గ్యాంగ్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కియా ఎస్‌ఐ రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అనుమానితులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే డయల్ 100కి గాని లేదా కియా పోలీస్‌స్టేషన్ నంబర్ 9346917078కు గానీ సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా చెడ్డీ గ్యాంగ్ సభ్యులకు సంబంధించిన చిత్రాలను కూడా విడుదల చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గోరంట్ల: మండల పరిధిలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్సీ మంగమ్మతో కలసి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ భూమి పూజ చేశారు. రెడ్డిచెరువుపల్లి, గుత్తివారిపల్లి గ్రామాల్లో రైతుల సౌకర్యర్థం దాదాపు రూ.78 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు వ్యవసాయ గిడ్డంగులకు భూమి పూజ చేశారు. అలాగే కాలేకుంటపల్లిలో రూ.10 లక్షలతో టీటీడీ నిధులతో నిర్మించనున్న భజన మందిరం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. రైతుల సౌకర్యార్థం ఎరువులు ఆయా గ్రామల్లో నిలువ ఉంచి సకాలంలో అందించేందుకు వ్యవసాయ గిడ్డంగులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, సర్పంచ్ వినోద్, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, బూదిలి సహకార సంఘం అధ్యక్షుడు రఘురామిరెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ భర్త నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ గిడ్డంగుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ

పుస్తక పఠనంతో మేధాశక్తి

పరిగి: పుస్తక పఠనంతో మేధాశక్తి పెంపొందుతుందని గ్రంథాయాధికారులు లక్ష్మీప్రసన్న, విజయకుమారి తెలిపారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పరిగిలో విజయకుమారి, సేవామందిరంలో లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

రొళ్ల: పిల్లల చదువు పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ-2 శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో అన్ని పాఠశాలలకు ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఎస్ఏ-1 ప్రశ్నపత్రాలకు సంబంధించిన బండిల్స్‌లను ఉపాధ్యాయులకు అందజేశారు. తొలుత గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 4 వేల గ్రంథాలయ పుస్తకాలను పంపిణీ చేశారు.

చిలమత్తూరు: పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు అని గ్రంథాలయాధికారి మల్లికార్జున అన్నారు.



చిలమత్తూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసిన దృశ్యం

బుధవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను వీక్షించారు.

మడకశిర: పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠకులు, విద్యార్థులకు మాదక



పరిగి: గ్రంథాలయంలో పుస్తకాలను చదువుతున్న విద్యార్థులు

ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరించారు. అలాగే కాకుండా పుస్తకాలు చదవడం వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాధికారి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి: స్థానిక శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జయసింహరాజు మాట్లాడుతు పుస్తకాలు చదివే అలవాటును చిన్ననాటి నుంచి అలవరుచుకోవాలన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

గుడిబండ: బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని సీడీపీఓ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని మహాత్మజ్యోతిరావు పూలే బాలికల కళాశాలలో ఆర్డీటీ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఆ సంస్థ సెక్టర్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆర్డీటీ రీజిపల్ డైరెక్టర్ మల్లికార్జునతో కలిసి ఆమె మాట్లాడారు. ప్రిన్సిపాల్ జ్యోతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

గుడిబండ: మండల పరిధిలోని దేవరహట్టి సచివాలయం-2 ఆవరణలో 'వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారే గౌడ్, జేసీఎస్ కన్వీనర్ శివకుమార్ తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని ఏఆర్ రొప్పం గ్రామ సచివాలయం వద్ద గురువారం మధ్యాహ్నం 3 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గీత, ఎంపీపీ కవిత తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామాల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

అమరాపురం: అమరాపురం గ్రామ సచివాలయం-2లో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు.

గోరంట్ల: పట్టణంలోని రెండో సచివాలయం పరిధిలో ఉదయం 10 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగుతుందన్నారు.

పెనుకొండ: పట్టణంలోని 1వ సచివాలయంలో నేడు మధ్యాహ్నం 3 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ బోయ నరసింహ తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ నేతృత్వంలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

రొళ్ల: స్థానిక సచివాలయం-2 ఆవరణంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ నాగేంద్ర తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

అక్కమ్మ కొండపై మట్టి తవ్వకం



కొండ తవ్వుతున్న దృశ్యం

సోమందేపల్లి: మండల కేంద్రంలోని అక్కమ్మ కొండపై అక్రమంగా మట్టి తవ్వకాలు సాగిస్తుండటంపై స్థానికులు తహసీల్దార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. గుట్ట పొరంబోకు స్థలంలో కొంత మంది అక్రమార్కులు జేసీబీ ద్వారా మట్టి తవ్వి ట్రాక్టర్‌ల ద్వారా లే అవుట్, పునాదులకు తరలించి జేబులు నింపుకుంటున్నారన్నారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ సురేష్ రెవెన్యూ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించి పనులను ఆపు చేయించారు. అయితే తిరిగి యథేచ్ఛగా మట్టి తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రొళ్ల: మండల పరిధిలోని జీరిగేపల్లి - హునిసేకుంట గ్రామం ప్రధాన రోడ్డుపై బుధవారం కారు బోల్తా పడింది. వివరాల్లోకి వెళితే... అగళి మండలం పి.బ్యాడిగెరకు చెందిన వన్నేష్ అనే వ్యక్తి కారులో తన స్నేహితులతో కలిసి పని నిమిత్తం స్వగ్రామం నుంచి హెచ్‌టీ హళ్లి గ్రామం వైపు వెళ్తున్నారు. అయితే జీరిగేపల్లి సమీపంలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. అయితే కారులో ఉన్న వారు స్వల్ప గాయాలతోనే బయట పడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.



బోల్తా పడిన కారు

ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

రొద్దం: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో ఎంపీపీ పైగేరి చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం 9వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు శాఖల సమస్యలపై చర్చించారు. ఎంపీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని శాఖ అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఎక్కడా సమస్య రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సభలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. గత సమావేశంలో సభదృష్టికి వచ్చిన సమస్యలు ఎంత వరకూ పరిష్కారం అయ్యాయో చర్చించారు. జగనన్న సురక్ష , గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలకు



మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రశేఖర్

దాదాపుగా పరిష్కారం చూపామని అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావతి, తహసీల్దార్ అనంతచారి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

పెనుకొండ: ర్యాగింగ్-మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, యాంటి డ్రగ్స్ అబ్యూస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఐ రాజేష్, హెడ్ కానిస్టేబుల్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తయిన వారికి ధ్రువపత్రాల పంపిణీ

హిందూపురం అర్బన్: పట్టణంలోని సంఘమిత్ర సమైక్య కార్యాలయంలో డీఆర్‌డీఏ, వైకేపీ, ఉపాధి కల్పన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్‌పై వారం రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు బుధవారం ఆశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య సర్టిఫికెట్లు అందజేశారు. స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు, ఉపాధి కల్పన ట్రస్ట్ ప్రతినిధులు రషీద్, రఘునాథ్‌రెడ్డి , డీపీఎం ఫైనాన్స్ అధికారులు రామిరెడ్డి, నాగరాజు, రామమోహన్, జిల్లా సమైక్య మండలి అధ్యక్షురాలు సిద్ద గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న పీడీ నరసయ్య

శుభకార్యం



వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు

పెనుకొండ: పట్టణ సమీపంలోని ఎస్ ఫంక్షన్ హాల్లో బుధవారం రాత్రి సోమందేపల్లి ఎంపీపీ గంగమ్మ, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ వెంకటరత్నం కుమారుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వేణుగోపాల్ వివాహ రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకరనారాయణ, సిద్దారెడ్డి, తిప్పేస్వామి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, అనంతపురం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పామిడి వీరాంజినేయులు, మాలగుండ్ల రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు వేణుగోపాల్, సాయి భావనను ఆశీర్వదించారు.

వ్యక్తి అదృశ్యం



వెంకటరాముడు (ఫైల్)

పెనుకొండ రూరల్: మండల పరిధిలోని మునిమడుగు గ్రామానికి చెందిన వెట్టి వెంకటరాముడు అదృశ్యమయ్యాడంటూ ఆయన భార్య అనిత బుధవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. రెండు నెలల క్రితం పెనుకొండకు వెళ్లివస్తానని చెప్పి వెళ్లిన మనిషి తిరిగి రాలేదన్నారు. అన్ని చోట్లా గాలించినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్ఐ చెప్పారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

రొళ్ల: స్థానిక సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో బుధవారం ఘనంగా 70వ సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్ సహకార జెండాను ఎగుర వేశారు. రైతులతో సమావేశమైన పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో మడకశిర సబ్ డివిజనల్ సహకార అధికారిణి మునిరత్నమ్మ, డైరెక్టర్లు ప్రకాష్‌గౌడు, తిప్పేమల్లప్ప పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



మడకశిర: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీఈటీ

మడకశిరరూరల్: మండల పరిధిలోని మణూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం సంధ్యారాణి, పీఈటీ అనిత తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్- 17 ,14 బాల, బాలికల జిల్లాస్థాయి పోటీల్లో నైపుణ్యం ప్రదర్శించారన్నారు. వాలీబాల్‌లో ఎస్ అంకిత, త్రోబాల్‌లో కేఎస్ బేబీ, స్టాండ్ బైగా తరున్‌నాయక్, సుమిత్ర ఎంపికయ్యారన్నారు.



రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన అరుణ్‌తో ఉపాధ్యాయులు

రొద్దం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న అరుణ్‌కుమార్ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పద్మజ, పీఈటీ రమేష్ తెలిపారు. అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో అండర్-17 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వివరించారు.

'పురం'లో బైక్ ర్యాలీ



పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: పట్టణంలో సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్సుయాత్రను విజయవంతం చేసిన వారందరికీ చైర్‌పర్సన్ ఇంద్రజ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా వాల్మీకి జయంతి

పావగడ: తాలూకాలోని చెన్నకేశవపుర గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం పూలతో అలంకరించిన వాల్మీకి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులు సమర్పించారు.

ఆలయానికి అమ్మవారి విగ్రహం



లక్ష్మీనిడిమామిడమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: అగళి మండలంలో నూతనంగా తయారు చేయించిన లక్ష్మీనిడిమామిడమ్మదేవి ఉత్సవ విగ్రహాన్ని బుధవారం భక్తులు వాహనంలో ఊరేగింపుగా జమ్మానిపల్లిలోని ఆలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అమ్మ ఉత్సవ విగ్రహానికి పురోహితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'జాబిలి'కి విమల జాతీయ సాహితీ పురస్కారం

పెనుకొండ: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత జాబిలి చాంద్‌బాషాకు విమల సాహితీ ఫౌండేషన్ అధ్యక్షుడు జెల్లి విద్యాధరరావు ఆధ్వర్యంలో అందించే విమల సాహిత్య జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పురస్కారం అందుకోనున్నట్లు జాబిలి చాంద్‌బాషా ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



రోడ్డు ప్రమాదం జరిగిన దృశ్యం

అమరాపురం: కర్ణాటక రాష్ట్రం చెళ్లకెర తాలుకా పరిధిలోని మీరాసాబ్ గేట్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. పోలీసుల వివరాలమేరకు.. అమరాపురం మండలం విరుపసముద్రంకు చెందిన అనిల్, వీరేష్ చెళ్లకెరలో కోళ్లను విక్రయించడానికి అమరాపురం నుంచి ఈచర్ వాహనంలో బయలు దేరారు. అయితే చెళ్లకెర తాలుకా పరిధిలోని మీరాసాబ్ గేట్ వద్ద అటు వైపు నుంచి వస్తున్న టిప్పర్‌ను ఈచర్ వాహనం ఢీ కొంది. ఈ ఘటనలో అనిల్ కుడి చెయ్యి పూర్తిగా విరిగిపోగా, వీరేష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. అనిల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

డోర్ నంబర్లు కేటాయించండి

పెనుకొండ: 'నియోజకవర్గంలో దాదాపు 10 నుంచి 15 ఇళ్లకు డోర్ నంబర్లు లేవు. ఎన్నికల సమయంలో ఇది సమస్యగా మారవచ్చు. వెంటనే ఆయా గృహాలకు డోర్‌నంబర్ల కేటాయించండి. వాటి వివరాలను ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడండి' అని పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు సబ్‌కలెక్టర్ కార్తీక్‌ను కోరారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సబ్ కలెక్టర్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫారం 6, 7, 8 ల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చిన విషయాన్ని సమావేశంలో వివరించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారు అయిన SADIQ S/o. S. KHAJAMOHIDDIN, R/O. DOOR NO. 26-4-3096, BALAJI NAGAR, HINDUPURAM TOWN, SRI SATHYASAI DISTRICT, A.P. అనువారు చేసిన సూచనల మేరకు చేయుచున్న బహిరంగ ప్రకటన ఏమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మా కక్షిదారు అయిన SADIQ అనువారు హిందూపురం సబ్-రిజిస్ట్రారు వారి కార్యాలయములో దస్తావేజు నెం. 8054/2020 గా రిజిస్టరు కాబడి హక్కు, అనుభవదారుడైన T.M. SUHEB S/O. T.M. AYUB, D.NO. 6-187, PATHURU VEEDHI, LEPAKSHI VILLAGE & MANDAL, SRI SATHYASAI DISTRICT, A.P., అను వారి నుండి కొనుగోలు చేసి రిజిస్టరు చేయించుకోదలచినారు. కనుక షెడ్యూలు ఆస్తి విక్రయము విషయములో ఎవ్వరికైనా ఎలాంటి ఆక్షేపణలు వున్న యెడల అట్టివారు వారి ఆక్షేపణలను ఈ ప్రకటన వెలువడిన 10 (పది) రోజులలోపు దిగువ కనపరచిన అడ్వకేటు గారికి తగు ఆధారములతో తెలుపుకొనవలెను. పై కనపరచిన గడువులోపుగా ఎవరి నుండి గాని ఎలాంటి అభ్యంతరములు రానియెడల షెడ్యూలు దాఖలా ఆస్తి వివాదరహితమని భావించి మా కక్షిదారు పేరున రిజిస్టరు చేయబడును.

షెడ్యూలు

శ్రీ సత్యసాయి (పూర్వపు అనంతపురము) జిల్లా, పుట్టపర్తి (పూర్వపు హిందూపురం) రి.డి., హిందూపురం సబ్.డి.కి చేరిన హిందూపురం గ్రామపొలం, హిందూపురం మున్సిపల్ ఏరియాలో డోర్ నెం. 1-7-18కి సమీపమున గల ఆస్తి వివరం

బాబు పార్ట్	స.నెం.-లి.	య.సెం.	య.సెం.	య.సెం.
స.తరి 2	94-3ఎ పైకి	0.54 పైకి	0.14 ఈ పైకి	0.03.5

ఇందుకు కొలతలు : తూ.ప- 44 అడుగులు, ఉ.ద - 34.65 అడుగులు, అనగా 169.4 చ.గ.లు విస్తీర్ణం గల బయలుజాగాకు **చెక్కుబంది :** (తూర్పు)-ఇదే స.నెం. పైకి బయలు, (పడమర)- రోడ్డు, (ఉత్తరం)-ఇదే స.నెం.పైకి బయలు, (దక్షిణం) - రోడ్డు. ఈ మధ్య గల పై కనపరచిన ఆస్తి పూరా.

టి. సంపత్ కుమార్, అడ్వకేట్, 24-3-33/9, రోడ్ నెం.2, పద్మావతి నగర్, మోతుకపల్లి, హిందూపురం. మొబైల్ నెం. 94947 05050, 91820 32622

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

హిందూపురం డివిజన్

9912220723, 9705346587
9010200238, 9912220726